తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)


అక్షరం ఆయుధం, వార్తే మార్గం

2026 జూన్ 28 ఆదివారం

సంపుటి : 11
సంచిక : 169
వెల : రూ. 5/-
పేజీలు : 8

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

## "మొబైల్ టెక్నీషియన్" అవ్వాలనుకుంటున్నారా..?



హైదరాబాద్ : నేటి డిజిటల్ యుగంలో స్మార్ట్ ఫోన్లు, ట్యాబ్‌లు, ఇతర మొబైల్ పరికరాల వినియోగం బాగా పెరిగిపోయింది. ఎడ్యుకేషన్, బిజినెస్, బ్యాంకింగ్, కమ్యూనికేషన్ వంటి అనేక అవసరాల కోసం ప్రజలు వీటిపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దాంతో మార్కెట్లో మొబైల్ ఫోన్ల రిపేరింగ్, నిర్వహణ, సాఫ్ట్‌వేర్ అప్డేట్లు, సర్వీసింగ్ లాంటి సేవలకు మంచి డిమాండ్ ఉంది.

### ఏ ఏ కోర్సులు చదవాలి?

- మొబైల్ సాఫ్ట్‌వేర్
- అడ్వాన్స్‌డ్ మొబైల్ సర్వీసింగ్
- మొబైల్ హార్డ్‌వేర్ రిపేరింగ్
- ఫ్లాషింగ్, స్మార్ట్ ఫోన్ చిప్ లెవల్ రిపేరింగ్
- ట్యాబ్, ఐఫోన్ రిపేరింగ్
- ల్యాప్‌టాప్ రిపేరింగ్ (అదనంగా)

6 నెలల నుంచి 12 నెలల వరకు వివిధ షార్ట్ టర్మ్ ట్రైనింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రాక్టికల్‌తో పాటు ఆధునిక పరిజ్ఞానం మీకు నేర్పి, మంచి టెక్నీషియన్‌గా తీర్చిదిద్దుతారు.

### ఈ కోర్సుల్లో నేర్చేవి

- మొబైల్ భాగాల నిర్మాణం, పనితీరు
- డిస్‌ప్లే, టచ్, బ్యాటరీ, ఛార్జింగ్ పోర్ట్ రిపేర్
- నెట్‌వర్క్, సౌండ్ సమస్యల పరిష్కారం
- సాఫ్ట్‌వేర్ అప్‌డేట్, ఫ్లాషింగ్, డేటా రికవరీ
- మైక్రో సోల్డరింగ్, చిప్ లెవల్ ట్రబుల్ షూటింగ్
- కస్టమర్ హ్యాండ్లింగ్, బిజినెస్ మేనేజ్‌మెంట్

### ఈ కోర్సులు ఎక్కడ నేర్పుతారు?

జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ అనుబంధ కేంద్రాలు, ప్రధాని మంత్రి కౌశల్ వికాస్ యోజన కేంద్రాలు, రాష్ట్ర ప్రభుత్వ నైపుణ్యాభివృద్ధి మిషన్లు, పాలిటెక్నిక్ కళాశాలలు, ఐటీఐలోని ఎలక్ట్రానిక్స్ విభాగాలు, ప్రైవేట్ మొబైల్ రిపేరింగ్ ట్రైనింగ్ సంస్థలు.



### ఉద్యోగ అవకాశాలు

- మొబైల్ సర్వీస్ సెంటర్లలో టెక్నీషియన
- ప్రముఖ కంపెనీల అధికృత సర్వీస్ సెంటర్లు
- అనుభవం తర్వాత సొంత షాప్ ప్రారంభం
- యాక్సెసరీస్, రీచార్జ్ సేవలు, సాఫ్ట్‌వేర్ సపోర్ట్

### ఎంత సంపాదించచ్చు?

మొదట్లో వేతనాలు తక్కువగా ఉన్నప్పటికీ, అనుభవం పెరిగే కొద్దీ ఆదాయం గణనీయంగా పెరుగుతుంది.

ఆసక్తి + కృషి + సాధన = విజయవంతమైన కెరీర్

### విద్యా అర్హత

పదో తరగతి పూర్తయ్యాక ఈ కోర్సుల్లో చేరి, ఇంటర్ (ఎంపీసీ/వొకేషనల్) లేదా ఐటీఐ ఎలక్ట్రానిక్స్ చదివితే మరింత ప్రయోజనం.

బలమైన పునాది → ఉన్నత నైపుణ్యాలు → మంచి భవిష్యత్తు.



## టాప్ ర్యాంకర్లంతా ఇతర రాష్ట్రాల బాట..

### - వెలుగులోకి షాకింగ్ నిజాలు



హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఈఏపీసెట్ ఇంజనీరింగ్ విభాగంలోని టాపర్లు మన రాష్ట్రంలో అడ్మిషన్లు పొందడం లేదు. ఈ ఏడాది ఈఏపీసెట్ టాప్ 100 ర్యాంకర్లలో కేవలం ఐదుగురు మాత్రమే ఏపీసెట్ వెబ్ కౌన్సెలింగ్‌కు దరఖాస్తు చేసుకోవడం గమనార్హం.

### కౌన్సెలింగ్‌కు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు వీరే

| | |
|---|---|
| 1 నుంచి 100 ర్యాంకులు వచ్చిన వారిలో | 5 మంది |
| 101 నుంచి 500 ర్యాంకులు వచ్చిన వారిలో | 42 మంది |
| 501 నుంచి 1000 ర్యాంకులు వచ్చిన వారిలో | 135 మంది |
| 10,001 నుంచి 5000 ర్యాంకులు వచ్చిన వారిలో | 2,611 మంది |
| 5,0001 నుంచి 10 వేల ర్యాంకులు వచ్చిన వారిలో | 3,898 మంది |
| 10,001 నుంచి 20 వేల ర్యాంకులు వచ్చిన వారిలో | 7,943 మంది |
| 20,001 నుంచి 40 వేల ర్యాంకులు వచ్చిన వారిలో | 14,831 మంది |
| 40,001 నుంచి 80 వేల ర్యాంకులు వచ్చిన వారిలో | 24,462 మంది |
| 80,001 నుంచి చివరి ర్యాంకు వరకు | 30,075 మంది |

రాష్ట్రంలో టాప్ 20 కాలేజీలు మినహా మిగతా ఇంజనీరింగ్ కాలేజీల్లో నాసిరకం విద్యా ప్రమాణాలు ఉండటమే ఇందుకు కారణమని నిపుణులు అంటున్నారు.

5 వేల తర్వాత ర్యాంకర్లే ఎక్కువగా రాష్ట్రంలో అడ్మిషన్లు పొందుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి.

## ప్రైవేట్ స్కూళ్ల ఇష్టారాజ్యానికి బ్రేక్..



అమరావతి : ప్రైవేట్ పాఠశాలల్లో అడ్మిషన్ సీజన్ వస్తే చాలు.. ఫీజుల పేరిట తల్లిదండ్రులపై ఆర్థిక భారం పెరుగుతుందన్న విమర్శలు ఏళ్లుగా వినిపిస్తున్నాయి. ఈ పరిస్థితికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో అధికారులు రూపొందించిన ముసాయిదాపై, పస్తుషద కసరత్తు జరుగుతోంది. తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులను స్వీకరించడానికి ఆన్‌లైన్ వ్యవస్థను తీసుకురానున్నారు. త్వరలోనే పూర్తి విధానం అమలు చేయనున్నట్లు సమాచారం.

### ఫీజుల నియంత్రణకు కొత్త విధానం

- అధిక ఫీజులకు అడ్డుకట్ట
- పారదర్శక విధానం అమలు
- జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు
- ఆన్‌లైన్ ఫిర్యాదు వ్యవస్థ
- నాణ్యమైన విద్య – తక్కువ భారం